

వైసిపి నేతల్లో ఓటమి గుబులు..!

తూర్పు రాయలసీమ (చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం) గ్రాడ్యుయేట్ నియోజవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటమిపై వైసిపి నేతలకు గుబులు పట్టుకుంది. మీరు బాధ్యులంటే మీరు బాధ్యులంటూ ఒకరిపై విమర్శలు చేసుకుంటున్నారు. త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి సమీక్ష చేయనున్నారు.ఈ సమయంలో ఫిర్యాదులు వెల్లువ చేసుకోనున్నారు. ఎంఎల్ఏలు ఎన్నికలను పట్టించుకోలేదనే విషయం చెబుతున్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఎవ్వరూ చెప్పడం లేదు. పరిస్థితి ఇలా ఉంటే 2024లో పరిస్థితి ఎలా ఉంటుందోననే భయం వైసిపి నేతల్లో కనిపిస్తోంది. కొందరు ఎంఎల్ఏలు పక్కచూపులు చూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజా వ్యతిరేకతను గుర్తించిన నెల్లూరు, వెంకటగిరి ఎంఎల్ఏలు పార్టీని వీడారు. టిడిపిలో టికెట్లు ఓకే చేసుకున్నారు. ఇప్పుడు మన పరిస్థితి ఏమిటనే విషయంపై మల్లగుల్లాలు పడుతున్నారు.

○త్వరలో ముఖ్యమంత్రి సమీక్ష
○ఒకరిపై ఒకరు ఫిర్యాదులకు సిద్ధం
○ఎంఎల్‌ఎల పనితీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తూర్పు రాయలసీమ ఎన్నికల్లో వైసిపి ఘోర పరాభవం చవి చూసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 175కి 175 సీట్లు సాధిస్తామని గొప్పలు చెబుతున్నారు. ఇదే పాటను ఇక్కడ ఎంఎల్ఏలు పదే పదే చెబుతున్నారు. జగనన్న పథకాల వల్ల ప్రస్తుతం ఉన్న 151 కాకుండా, మొత్తం సీట్లు వైసిపి కైవశం చేసుకుంటుందని ఆపార్టీ ఎంఎల్ఏలు, నేతలు ఊదరగొడుతున్నారు. ప్రజలకు కూడా వైసిపికి అంత అనుకూలత ఉందా ? అనే అనుమానం కలిగింది. నెల్లూరు జిల్లా వైసిపికి కంచుకోట లాంటిది. 2019 ఎన్నికల్లో ఇద్దరు ఎంపిలు, 10 మంది ఎంఎల్ఏలు, మేయర్, జడ్‌పి ఛైర్మన్, ఎంపిపి, జడ్‌పిటిసి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అంతా వైసిపి కైవశం చేసుకుంది. 2024 ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం అవుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలు చూసి వైసిపి నేతల్లో గుబులు పట్టుకుంది. టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఘన విజయం సాధించారు. తన సమీప అభ్యర్థి పి. శ్యామ్ ప్రసాద్‌రెడ్డిపై 34,110 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచారు. టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు 1,24,181 ఓట్లు రాగ, వైసిపి అభ్యర్థి 90,071 ఓట్లు వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లుకు 30 వేల ఓట్లు వచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పట్టభద్రులు తన నిరసన తెలిపారు. టిడిపి విజయం కన్నా ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఓటర్లు ఒపిగ్గ క్యూల్లో నిలబడి తమ హక్కును విని యోగించుకున్నారు. టీచర్లు తటపటాయించినా, పట్టభద్రులు మాత్రం కూడా బలుకున్నట్లు తీర్పు చెప్పడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇద్దరు ఎంపిలు, పది మంది ఎంఎల్ఏలు ఉన్నా పనిచే యలేదని ఆ పార్టీనేతలం టున్నారు. పట్టభద్రులు అభ్యర్థి పి. శ్యామ్ ప్రసాద్‌రెడ్డితో కొందరు నేతలకు వ్యక్తిగత వివాదాలతోనూ పనిచేయలేదని, చేసి ఉంటే ఇంత ఘోరగా ఓటమి జరిగేది కాదని చెబుతున్నారు. రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో సుమారు 29, 790 ఓట్లు చెల్లుబాటు కాలేదు. ఇందులో 80 శాతం వైసిపికి చెందినవిగా గుర్తించారు. దొంగ ఓటర్లు ఓటు వేయడం చేతకాక ఇలా జరిగిందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే పది మంది ఎంఎల్ఏలు ఎవరూ ఈ ఎన్నికల్లో పనిచేయలేదని ఆపార్టీ నేతలు అధిష్టానికి ఫిర్యాదు చేస్తున్నారు. కావలి ఎంఎల్ఏ రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చివరి రోజుల్లో వచ్చిన ఓటర్లకు విందు ఇచ్చి వెళ్లిపోయారని ఎక్కడా పెద్దగా పనిచేయలేదని చెబుతున్నారు. కోవూరు ఎంఎల్ఏ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి , ఉదయగిరి ఎంఎల్ఏ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తూతూ మంత్రంగా పనిచేశారని ఆపార్టీ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పి. శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి మధ్య ఉన్న విభేదాల కారణంగా ఓట్లు చేర్పించడం, పోల్ చేయించడంలో నిర్లక్ష్యం జరిగిందని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. నెల్లూరు నగరంలో పి. అనిల్‌కుమార్‌యాదవ్, ఇతర నేతల మధ్య ఉన్న విభేదాల కారణంగా ఎవరూ ఎన్నికల్లో సీరియస్‌గా తిరగలేదని చెబుతున్నారు. మున్సిపల్ వైఎస్ చైర్మన్ పి. రూప్‌కుమార్‌యాదవ్ ఒక్క ఓటర్‌ను కలవలేదని, ఎంఎల్ఏ అనుచరులు కలవనీయ్యలేదని తెలుస్తోంది. నెల్లూరు రూరల్, వెంకటగిరి నియోజకవర్గాల్లో ఎంఎల్ఏలు ఆపార్టీకి దూరమైయ్యారు,. ఆదాల ప్రబాకర్‌రెడ్డి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కేవలం పత్రికల్లో ఫోటోల కోసం పనిచేశారని ఆపార్టీ నేతలంటున్నారు. గూడూరు, సూళ్లూరుపేటలోనూ ఎంఎల్ఏలు పనిచేయలేదని చెబుతున్నారు. మొత్తంగా ఎంఎల్ఏలు మనకెందుకే అన్నట్లు వ్యవహరిచారని కొందరు నేతలు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో ఎంఎల్‌సి అభ్యర్థి పి. శ్యామ్ ప్రసాద్‌రెడ్డి ఓటర్లకు నగదు పంపిణి చేయలేదని, ఎంఎల్ఏలను పట్టించుకోలేదని అందుకే ఎవరి దారిలో వారు వెళ్లారని చెబుతున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి మనిషిగా పేరున్న శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి అందరూ కలిసి పనిచేస్తారని భావించారు. ఇవేమి పనిచేసినట్లు కనిపించడం లేదు. జగన్ సంక్షేమ పథకాలు ఓట్ల రూపంలో తనకు పడిపోతాయని వైసిపి ఎంఎల్ఏలు, నేతలు, కార్యకర్తలు భావించారు. ఎలిమినేషన్ కౌంటింగ్ ప్రాధాన్యతా ప్రక్రియ విధానంతో మొత్తం 2,48,360 ఓట్లకు గానూ కంచర్ల శ్రీకాంత్ కు 1,24,181 ఓట్లు, శ్యామ్ ప్రసాద్ పెర్నాటి కి 90,071 ఓట్లు వచ్చాయి. 34,110 ఓట్లు భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థి గెలిచారు. 29,790 ఓట్లు చెల్లలేదు. ఇదిలా ఉంటే ఈ ఫలితాలు వైసిపి నేతలను ఆలోచనలో పడేసినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే ప్రజా గ్రహం గుర్తించిన నెల్లూరు రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వెంకటగిరి ఎంఎల్ఏ ఆనం రామనారాయణరెడ్డిలు ఆపార్టీకి గుడ్‌బై చెప్పారు. టిడిపిలో చేరేందకు సిద్ధమయ్యారు. వైసిపిలో ఉన్న కొందరు నేతలు రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుదోననే ఆందోళనలో ఉన్నట్లు కనిపిస్తోంది. కొందరు ఎంఎల్ఏలు పక్కచూపులు చూస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రితో సమీక్ష తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో చూడాలి.

నెల్లూరులోని వైసిపి కార్యాలయం...

పోరాట యోధురాలు 'మల్లు స్వరాజ్యం'

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళలకు ఆస్తి హక్కు సాధించడంలో, వ్యవసాయ కూలీలు, మహిళల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో కీలక భూమిక పోషించిన తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు 'మల్లు స్వరాజ్యం' మహోన్నతురాలు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బాలాజీ నగర్‌లోని రామచంద్రారెడ్డి భవన్‌లో తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. తొలుత మల్లు స్వరాజ్యం చిత్రపటానికి ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ తెలంగాణా సాయుధ పోరాటంలో కీలక బాధ్యతలు పోషించి వందలాది పల్లెల విముక్తి పోరాటంలో అగ్రభాగాన నిలిచిన మల్లు స్వరాజ్యం పోరాటా యోధురాలు అన్నారు. స్త్రీలపై జరిగే ఆకృత్యాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడంలో కీలక భూమికను పోషించిందన్నారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయడమే ఆమెకు ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పీడిత ప్రజలకోసం తన సర్వస్వాన్ని ధారోసి అనేక త్యాగాలు చేసిందన్నారు.వీర తెలంగాణ పోరాటంలో దాదాపుగా 3 వేల గ్రామాల్లో సాయుధ పోరాటం సాగించి వేలాది ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేయడంలో కీలక భూమికను పోషించిందన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు, సిపిఎం సీనియర్ నాయకులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.అజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ మహిళా ఉద్యమాలు నిర్వహించడమే కాకుండా అనేక భూ పోరాటలు నిర్వహించిన నిరుపేదలకు భూ పంపిణీలో తన పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణ, సిపిఎం నగర, రూరల్ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల కృష్ణయ్య, పలు ప్రజా సంఘాల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

'కోటంరెడ్డి' ఆత్మీయ సమావేశం

భారీగా హాజరైన కార్యకర్తలు

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలో 29వ డివిజన్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అ ప్రాంతం నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరైయ్యారు. రు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తాను అత్యంత కష్టకాలంలో ఉన్నా' మీ అందరి ఆశీస్సుల కోసం వచ్చానని, . ఎల్లప్పుడూ మీ ఆశీస్సులు ఇలాగే ఉండాలని కోరారు. ప్రత్యేక పరిస్థితుల్లో వైసిపిని వీడాల్సి వచ్చిందన్నారు. గత 9 ఏళ్ళుగా అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలమధ్యలో ఉంటూ ఎంఎల్ఏ అంటే శ్రీధర్ రెడ్డిలాగా ఉండాలి అనే విధంగా చేసి చూపించానన్నారు. . అధికార పార్టీ శానసభ్యుడిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం చెప్పులు అరిగేలా తిరిగానని, ముఖ్యమంత్రి చెప్పినా ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. అధికార పక్షం నుంచి దూరంగా జరిగిన తరువాత ఈ కష్టకాలంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఋణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ సమావేశంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న దాత

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల పర్యవేక్షణలో శరవేగంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతోంది. భక్తులు తమ వంతు విరాళాలు ఆలయ నిర్మాణానికి అంద జేస్తున్నారు. ఆదివారం సూర్యబార్ అండ్ రెస్టారెంట్ అధినేత, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు తన మనవడు సుమిత్ ఆర్యన్ పుట్టినరోజు సందర్భంగా పిడికిటి సూర్య కుమార్, రష్మిత కుమారుడు సుమిత్ ఆర్యన్ రూ.1,01,116లు, సువర్ణ యంత్రానికి రూ.5816లు విరాళం అందజేశారు. పి రాకేష్ చంద్ర, భార్య లలిత కుమార్తె నిషిరా రూ.5816లు, డాక్టర్ పిడికిటి లావణ్య రూ.5816లు, పిడికిటి సామ్రాజ్యం రూ.5816లు డీఎస్పీ కండే శ్రీనివాసులు చేతులమీదుగా ఆలయ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. నిర్మాణ కమిటీ సభ్యులు మాదాల మాల్యాద్రి, ఆవుల మాధవరావు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి -కందుకూరు : అద్దంకి విశ్వబ్రాహ్మణ స్వయంవరం ఆధ్వర్యంలో ఈ నెల 26న శింగరకొండ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రంలో ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహి స్తున్నట్లు కందుకూరు విశ్వ బ్రహ్మణ సంఘం నాయకులు పడకండ్ల ప్రసాద్ తెలిపారు. ఈ వేదికలో యువతీ, యువకులను ప్రత్యక్షంగా పరి చయం చేయబడునని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్న వారి ద్వారా 6000 మంది సమాచారాన్ని అందిస్తా మన్నారు. 24తేదీ నాటికి రూ. 300 ఎంట్రీ ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమ కరపత్రాన్ని అద్దంకి కమటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వాహకులు పొన్నపల్లి బ్రహ్మానందం అధ్యక్షుతన జరిగిన సమావేశంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసా చారి, బాపట్ల జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శి మునగంటి నరసింహాచారి ఆదివారం ఆవిష్కరించారు.

రాంగోపాల్ వర్మ క్షమాపణలు చెప్పాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఇటీవల నాగార్జున ఆచార్య యూనివర్సిటీలో గెస్ట్ గా పాల్గొన్న రాంగోపాల్ వర్మ యువతను తప్పుదోవ పట్టిస్తూ మహిళలను అవమానించే విధంగా మాట్లాడారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకురాలు పనభాఖ భూలక్ష్మి డిమాండ్ చేసింది. ఆదివారం నగరంలోని టిడిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశానికి సంపద అయినటువంటి యువతను తప్పుదోవ పట్టిస్తూ తల్లిదండ్రులు, గురువులు మాట వినొద్దు, మీకు నచ్చిన విధంగా తినండి,తాగండి, ఎంజాయ్ చేయండి సలహాలు ఇవ్వడం దారుణమన్నారు. మహిళా కమిషనర్ వాసిరెడ్డి పద్మ ముఖ్యమంత్రి కుటుంబంలోని మహిళలకే మహిళా కమిషనర్‌లా వ్యవ హరిస్తున్నారన్నారు. ఆడబిడ్డలపై అత్యాచారాలకి తల్లి పెంపకాన్ని తప్పు పట్టిన మహిళ హోమ్ మినిస్టర్ వనిత ఇలాంటి దుర్మార్గులపైన ఎలాంటి చర్యలు తీసు కుంటారో సమాదానం చెప్పి తీరాలన్నారు. ఇప్పటికైనా రాంగోపాల్ వర్మ మహి ళలకు క్షమాపణలు చెప్పాలన్నారు. తెలుగు మహిళలు నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొమరి విజయమ్మ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోడ పద్మ, పార్లమెంట్ అధికార ప్రతినిధి శ్రీదేవి, పార్లమెంట్ కార్యదర్శులు సెల్వి, ప్రమీలమ్మ మహిళలు పాల్గొన్నారు.

20 నుంచి 'ఆధార్' సేవలు

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలో ఉలవపాడు సచివాలయం 3లో (పోలీస్ స్టేషన్ పక్కన) 20వ తేదీ నుంచి 21, 27, 28, 29 తేదీల్లో స్పెషల్ ఆధార్ క్యాంపుల్, ఆధార్ సేవలు అందివ్వనున్నారు. ఈ సేవలను మండలంలోని ప్రజలందరు ఆధార్ సర్వీసులను వినియోగించుకోవాలని చెంచమ్మ తెలిపారు.

ఇది ప్రజా విజయం..!

2024 ఎన్నికల్లో కలిసి వెళ్తాం.. -టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలో జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయం ప్రజా విజయమని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రజల వ్యతిరేకత ఎలా ఉందో ఈ ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. 'వై నాట్ 175 అంటూ గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రికి పులివెందుల ప్రజలు కూడా బుద్ధిచెప్పారన్నారు. ప్రభుత్వ అవినీతి, అరాచకం, విచ్చలవిడి తనం, దౌర్జన్యాలు, ఇలా ఒక్కమేటి అన్ని కలిసి ఆపార్టీ ఓటమికి కారణమైయ్యాయన్నారు. పశ్చిమ రాయలసీమ టిడిపి గెలిచినా అధికారపార్టీ అరాచకాలు సృష్టించిందని, చివరికి ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తమ అభ్యర్థికి డిక్లరేషన్ ఫామ్ ఇచ్చారన్నారు. టిడిపి, నేతలు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని, పిడిఎఫ్, యుటిఎఫ్, ఎపిటిఎఫ్, బిజెపి ఇతర సంఘాలు రెండో ప్రాధాన్యత ఓటు తమకు వేయడం వల్ల విజయం సునాయశమైయిందన్నారు. తూర్పు రాయలసీమలో 34,110 ఓట్లు భారీ మెజార్టీతో గెలిచామన్నారు ఇది అందరి విజయమన్నారు 2024 ఎన్నికల్లో ఎవరు కలిసి వస్తే వారితో వెళ్తామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపికి భారీ మెజార్టీ వచ్చిందని, ఓట్లు చేర్పించడం, పోల్ చేయడంలో మంత్రి కాకాణి పాత్ర ఏమీ లేదన్నారు. గతంలో వారిద్దరి మధ్య ఉన్న విభేదాల కారణంగా ఇలా జరిగిందన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఇదే ఉత్సహంతో పనిచేయాలని, 2024 విజయం కూడా తమదేనన్నారు. జగన్ లాగా తాము 175 అనడం లేదని, తప్పకుండా సర్వేలు, ఇతర నివేదికలు ఆదారంగా 155 సీట్లు టిడిపి గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. విలేకర్ల సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పోరేటర్లు రాజా నాయుడు, పెంచలనాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిరుమలనాయుడు

టిడిపి వైపు పట్టభద్రులు : టిఎన్‌ఎస్‌ఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి క్లీన్ స్వీప్ చేసిందని, ఈ ఫలితాలు చూసి ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి మతి భ్రమించిందని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కాకార్ల తిరుమల నాయుడు అన్నారు. ఆదివారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలు ప్రభుత్వం పై పెద్ద ప్రభావం చూపవంటూ గాంభీర్యం ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తమకు ద్రోహం చేసిన వైసిపికి బుద్ధి చెప్పడంలో పట్టభద్రులు సఫలం అయ్యారన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఫలితాలు 108 నియోజకవర్గాల్లో ప్రజల నాడిని స్పష్టం చేస్తున్నాయని,రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలకు ఈ ఫలితాలు సెమీ ఫైనల్స్‌గా అభివర్ణించారు.108 నియోజక వర్గాల్లో పట్టభద్రుల తీర్పు ను అవమానిస్తూ సజ్జల రామకష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, పట్టభద్రులకు క్షమాపణ చెప్పాలన్నారు.175 కు 175 సీట్లు గెలుస్తామనే వైసిపి నేతల బీరాలకు పట్టభద్రులు తమదైన శైలిలో సమాధానం చెప్పాలన్నారు. మొత్తంగా పట్టభద్రులు, మేధావులు టిడిపి వైపే ఉన్నారని ఈ ఎన్నికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్ గౌడ్ తెలుగు యువత నాయకులు వేణుగోపాల్, ప్రవీణ్, రఫీ అహ్మద్, సునీల్, రాజేష్ ,నవీన్, దేవా చౌదరి, జీవన్, సత్తార్ పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు

కోవిడ్-19, హెచ్3ఎన్2 ఫ్లూ వైరస్ బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు పిలుపు నిచ్చారు. ప్రజలు కోవిడ్ నియమనిబంధనలు పాటించాలని, బౌతిక దూరం పాటించాలని,మాస్కు, శానిటైజర్ వినియోగించాలన్నారు. మూడు రోజులుగా దగ్గు, జ్వరం, తదితర అనారోగ్య సమస్యలుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి సలహాల మేరకు మందులు వాడుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలు , లక్షణాలుంటే కనీసం ఐదు రోజుల పాటు ఐసోలేషన్‌లో ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలుంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు 104, 1077 నెంబర్లకు ఫోన్ చేసి వైద్యుడి సలహాలు తీసుకోవాలన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు : రక్తదానంపట్ల ప్రజల్లో అవగాహన మరింత పెరగాలని నగర డిఎస్‌పి డి. శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం లక్ష్యం ఫౌండేషన్ 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, పిఎంపి సౌజన్యంతో బుజబుజ నెల్లూరు ప్రాంతంలోని రామాలయం ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిభిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రమాదాల్లో సరైన సమయానికి రక్తం దొరకక ఎంతో మంది మత్యవాత పడుతున్నారని, రక్తదానం చేయటం ద్వారా వారందరికీ ప్రాణదాతలుగా యువత మారవచ్చని ఆయన పేర్కొన్నారు. రక్తదానం చేయటం గురించి యువతలో ఎన్నో అపోహలు నెలకొన్నాయని, వాటిని తొలగించే చొరవ యువత తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సాంకేతికంగా ఎంతో అభివద్ధి సాధించినా రక్తానికి ప్రత్యామ్నాయాన్ని ఇప్పటి వరకూ కనుగొన లేకపోయామన్నారు. ప్రతిఫలం ఆశించకుండా చేసే రక్తదానం, ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి శ్రీ పరవస్తు నాగ సాయిసూరి, ఆకాష్ హాస్పిటల్ వైద్యులు డా. డి.మధుసూదన్ మాట్లాడుతూ, రక్తదానం చేయటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు ఏర్పడవని, ఈ విషయం పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు వైద్యులు చేస్తున్న కషికి, యువత చొరవ తోడు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అనుమల జయప్రకాష్, పి.ఎం.పి.అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి శాఖవరపు వేణుగోపాల్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, లక్ష్యం ఫౌండేషన్ చైర్మన్ దూడల చంద్ర శేఖర్, సభ్యులు మధు, రాజేంద్ర, రిషి, అభి, భాను, అరుణ్, సాయి, శివ, సూరి, నిరంజన్, వెంకయ్య, సుధీర్ పాల్గొన్నారు.

టిడిపి సంబరాలు సిగ్గుచేటు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : టిడిపి పట్టభద్రుల స్థానాల గెలుపుపై వైసీపీ జిల్లా అధి కార ప్రతినిధి తలమంచి సురేం ద్ర బాబు విమర్శలు సంధించా రు. ఆదివారం తన గహంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశం లో ఆయన మాట్లా డుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన 4 ఏళ్ల తర్వాత కూడా సర్పంచ్ , స్థానిక సంస్థల, ము న్సిపాలిటీ, కార్పొరేషన్, చివరి కి ఎమ్మెల్యే ఉప ఎన్నికల్లో పో టీ ఇవ్వలేక చేతులెత్తేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క టీ డీపీ మాత్రమేనని ఏద్దేవా చేశా రు. కేవలం మూడు స్థానాల్లో పీడీఎఫ్ మద్దతుతో గెలిచి టిడిపి సంబరాలు జరుపుకొంటుండడం హాస్యాస్పందగా ఉందన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఫీజు కట్టలేక అర్ధాంతరంగా ఆ గిపోయిన ఓ పేద విద్యార్థినికి జై గౌడ్ సేన ఆర్థిక సాయం అం దించి ఆదుకొంది. పొదలకూరు మండలంలోని బిరుదువోలు గ్రామానికి చెందిన నిరుపేద కైతేపల్లి మల్లిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ కాలేజీ ఫీజు కట్ట లేక చదువు మానేసింది.విషయం తెలుసు కున్న తోటపల్లిగూడూరు గ్రామానికి చెందిన జై గౌడ్ సేన జిల్లా అధ్యక్షులు మన్నెం రా ము గౌడ్ జై గౌడ సేన కమిటీకి తెలిపారు. రాము గౌడ్ ఆ హ్వానం మేరకు జై గౌడ సేన జి ల్లా ఉపాధ్యక్షులు ఏపూరు వెం కటేశ్వర్లు గౌడ్ సొంత నిధుల నుంచి 10 రూపాయలను నిరు పేద విద్యార్థిని మల్లికకు ఆది వారం అందజేశారు.

శ్రీకాంత్‌కు 'ఇంటూరి' అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సిగా ఎన్నికైన కంచర్ల శ్రీకాంత్‌ను తిరుపతిలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కలిసి అభినందనలు తెలిపారు. ఎంఎల్‌సిగా ఎన్నికైన శ్రీకాం త్‌ను ఆదివారం నాగేశ్వరరావుతో పాటు కందు కూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ఎన్‌వి సుబ్బారావు, గోచిపాతల మోషె, దామా మల్లేశ్వరావు, షేక్ రఫీ , చేకూరి కృష్ణ, విరవిచంద్ర కలిసి అభినందనలు తెలిపారు.

శ్రీకాంత్ విజయంపై సంబరాలు

వలేటివారిపాలెం : ఎంఎల్‌సిగా కంచర్ల శ్రీకాంత్ గెలుపునకు కషి చేసిన వారందరికీ టిడిపి మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం ధన్య వాదాలు తెలిపారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెం టిడిపి కార్యాలయంలో ఆదివారం కేకును కట్ చేశారు. అనంతరం ప్రధాన కూడలిలో బానసంచాలు కాల్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు ఓలేటి నరసింహం, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, శామీరుపాలెం సర్పంచ్ నవులూరి రాజా రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని ఆంజనేయులు ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు

నూతనంగా ఎన్నికైన ఎంఎల్‌సి పి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ నెల్లూరు డిస్టిక్ వారి సంఘం డైరీ, పోస్టర్ విడుదల చేశారు. నెల్లూరు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వల్లభ దాస్ సాల్మన్ అనేక మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి ఎయిడెడ్ సమస్యలు వివరించారు. టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఎయిడెడ్ నుండి గవర్నమెంట్ కు వెళ్లిన వారికి పూర్తి సర్వీస్ కల్పించాలని, రోలు బాగా ఉండి టీచర్స్ కొరత ఉన్న దగ్గర న్యూ అపాయింట్మెంట్ చేయాలని, ఎయిడెడ్ నుండి గవర్నమెంట్ కి వెళ్లిన ఉపాధ్యాయులకు వారి క్వాలిఫికేషన్ బట్టి ప్రమోషన్ కల్పించాలన్నారు. ఈ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

మాట్లాడుతున్న జివిబి కుమార్

ప్రజాశక్తి -ఉలవపాడు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఏప్రిల్ 5న సిఐటియు, ఎఐకెఎస్, వ్యవసాయ కార్మిక సంఘం తదితర సంఘాల ఆధ్వర్యంలో జరిగే చలో ఢిల్లీ కారయక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీకుమార్ తెలిపారు. ఆదివారం ఆయన ఇక్కడ జరిగిన సమావేశంలో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలన్నీ నిర్వీర్యం చేసి, కార్పొరేట్లకు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అప్పచెప్పిందని విమర్శించారు. ఈ సమావేశానికి మండల నాయకులు ఎస్.డి. గౌస్ బాషా అధ్యక్ష వహించారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు వై. నాగార్జున, కత్తి సుజాత, కే.శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికలతో వైసిపికి హెచ్చరికలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు పట్టభద్రులు ఓడించడం తథ్యమని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనమండలికి జరిగిన మూడు పట్టభద్రుల ఎన్నికలలో టిడిపి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించడం చరిత్రాత్మక విజయమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసిన అడ్డదారులు దొంగ ఓట్లు 6, 7 తరగతి వారికి ఓటు హక్కు కల్పించి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అవాంఛనీయ సంఘటనలు చేయడంతో పట్టభద్రులు భారీ మెజారిటీతో ముగ్గురు శాసనమండలికి గెలిపించడం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని దుయ్యబట్టారు. విశాఖపట్నం రాజధాని కావాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకోలేదని అమరావతిని అసలైన రాజధాని అని ఈ ఎన్నిక ద్వారా పట్టబదులు రానున్న ఎన్నికలకు నాంది పలికారని ధ్వజమె త్తారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాక్షస పాలన అందిస్తున్న ప్రభుత్వానికి ఓటమి తప్పదని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోస్యం పలికారు.

కొండాపురంలో సంగ్రామయాత్ర

ప్రజాశక్తి-కొండాపురం : మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎల్‌సి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం 5వ రోజు వరికుంటపాడు మండలం గుడిసెగుండ్ల గ్రామంలో మొదలైన పాదయాత్ర కొండాపురం మండలం కొత్తపల్లి గరిమెనపెంట గ్రామాల్లోకి చేరుకుంది. ఎంఎస్‌పి నాయకులు ఆంథోనిమాదిగ నేతృత్వంలో అడుగడుగునా, నీరాజనాలు పలికిన మాదిగ పెద్దలు మహిళలు విద్యార్థులు యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏప్రిల్ 3న జరిగే బిజెపి జిల్లా కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఎస్‌పి రాష్ట్ర సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా మహిళా విభాగ ఇన్‌ఛార్జి గేరా జానకి మాల, ఎంఎస్‌పి నాయకులు తాతపూడి డేవిడ్ మాదిగ, ఎంఎంఎస్ జిల్లా కో కన్వీనర్ మంద సుజాత మాదిగ, కంచుపాటి భాగ్యరాజ్, వడ్లపల్లి తిరపతయ్య వి.శ్రీనివాసులు, ముంగర ఏసుమాదిగ, గంగపట్ల రవీంద్ర, గంగపట్ల సురేష్, కంచుపాటి మహేష్, చవలమూడి ప్రవీణ్, కుల్లూరి నరసింహులు, కంచుపాటి రత్తయ్య, చవలమూడి ఆనందరావు, కుల్లూరి బాలయ్య పాల్గొన్నారు.

ప్యాకింగ్ వస్తువుపై గడువు తేదీ తప్పనిసరి

ప్రజాశక్తి-వరికుంటపాడు : వినియోగదారులు నిత్యం వాడే వస్తువులు కొనుగోలు చేసే ముందు ఆ వస్తువు తయారు తేదీ, గడువు తేదీ చూసుకొని కొనవాల్సిందిగా మండల వినియోగదారుల ఫోరం, వినియోగదారులను హెచ్చరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరాణా, కూల్ డ్రింక్ షాపులు వారు కూడా, వారు విక్రయించే ప్రతి ప్యాకింగ్ వస్తువుపైన తయారు తేదీ గడువు తేదీలు ఉండేలాగా వారు కొనుగోలు చేసి ప్రజలకు విక్రయించే విధంగా ఉండాలన్నారు. లేకుంటే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. ఇంతకు మునుపే చాలాసార్లు పత్రికా విలేకరుల ద్వారా ప్రజలకు అవగాహన కలిగే విధంగా పలుసార్లు ప్రకటనలు ఇచ్చామని తెలిపారు. అయినా కొంతమంది వ్యాపారస్తులు ఈ విషయాన్ని పెడచెవున పెడుతున్నారని వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్ మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని నాణ్యతలేని మరియు గడువు తేదీ లేని వస్తువుల విక్రయాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. లేకుంటే ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యమ్రంలో మండల వినియోగదారుల ఫోరం సభ్యులు, వైస్ ప్రెసిడెంట్ మహేష్, బి శివారెడ్డి, చెన్న కృష్ణయ్య, సూర్యనారాయణ, మధుకృష్ణ పాల్గొన్నారు.

24న 'ఎంఎస్‌ఆర్'లో ప్లేస్‌మెంట్స్

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కాలేజీలో 24న శుక్రవారం ఇఒఎస్ గ్లోబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి ఆదివారం తెలిపారు. బ్యాంకింగ్ సెక్టార్‌కు సంబంధించి ఎంపికలు నిర్వహిస్తారని తెలిపారు. వాయిస్ ప్రాసెస్ - బిపిఒకు సంబంధించి తెలుగు, తమిళం, మలయాళం, ఇంగ్లీష్, కన్నడ, హిందీ, మరాఠీ, బెంగాలీ భాషలలో ఏదైనా ఒక దానిలో పరిజ్ఞానం ఉండాలన్నారు. 2019 నుండి 2022 వరకు ఏదైనా డిగ్రీ పాస్ అయిన వారు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు, ఏ కాలేజీ వారు అయినా అర్హులని తెలిపారు. చెన్నైలో జాబ్ చేయవలసి ఉంటుందని, నెలకు రూ.17,000 జీతం ఉంటుందన్నారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కాలేజీకి సంబందించిన 7893679141, 9000660259, 7995042958, 6305933265 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్, రెడ్‌క్రాస్ యోగ కేంద్రం ఆధ్వర్యంలో కావలి రెడ్‌క్రాస్, ఇతర జిల్లాలు, రాష్ట్రాల హెడ్ క్వార్టర్లలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా కేంద్రం ఇంచార్జ్ జనార్ధన్ గురూజీ, సవియర్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రణీత్ మాట్లాడారు. సేవియర్ సభ్యులు మాధురి, కీర్తి, దీపిక, నవ్య, మావ్యజాహ్నవి, కరిష్మా, శ్రావణి, లిఖిత, హర్ష, వినీల్, రమన్, శ్రీను, కౌశిక్, భార్గవ్, నాగేంద్ర, పవన్, సాయి, రాజేష్, నవీన్, దీపక్, తరుణ్, సుజిత్, పవన్‌కుమార్, చైతన్య, మనీష్, పవన్‌కళ్యాణ్, తౌహీద్,షోయబ్ పాల్గొన్నారు.

గంగపట్నంలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్‌తేజ్ పుట్టిన రోజు వేడుకలలో భాగంగా అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు రాష్ట్ర చిరంజీవి యువత సహకారంతో నెల్లూరు జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు గుడి హరికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంగపట్నం గ్రామంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు మార్కెట్ సురేష్, కృష్ణారెడ్డి, వై.రవి కుమార్, మాధవ్, మారుతీ, సుమన్, వెంకయ్య, పవన్ కళ్యాణ్, తదితరులున్నారు.

విశాఖ జట్లు హ్యాట్రిక్

ప్రజాశక్తి-కావలి : డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో గత 3రోజులుగా ఉత్కంఠ భరితంగా జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో 3వ రోజు ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో విశాఖపట్నం బాలుర, బాలికల జట్లు 3వసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాయి. విజేతలైన క్రీడాకారులకు ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు వివిధ జిల్లాలనుంచి వచ్చిన బాల, బాలిక క్రీడకారులకు పోటీలను నిర్వహిస్తే, క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తుందన్నారు. డిబిఎస్ కళాశాల క్రీడా మైదానంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు పురుషుల, మహిళల టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. పురుషుల విభాగంలో విజేతగా నిలిచిన విశాఖపట్నం జట్టు, రన్నరప్‌గా ప్రకాశం జట్టు స్థానం, మహిళల విభాగంలో విజేతగా నిలిచిన విశాఖపట్నం జట్టు, రన్నరప్‌గా ఈస్ట్ గోదావరి జట్టు స్థానం నిలిచాయి. ముగింపుసభలో ప్రముఖులు ఆ జట్లకు ట్రోఫీలు, మెడళ్లు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్ నాయుడు మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి జూనియర్ ఇంటర్ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను తమ కళాశాలలో నిర్వహిచడం హర్షిచదగిన విషయమని తెలియజేశారు. కార్యక్రమానికి సహకారం అందించిన జిల్లా సెక్రెటరీ శ్రీనివాసులు, పి.మురళి, నేషనల్ ప్లేయర్‌కి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బాల్‌బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడాకారులు, పితామహులు రావూరు వెంకటరావు, సెక్రటరీ రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎస్.ప్రసాద్ యాదవ్, ఎఎంసి చైర్మన్, కావలిరూరల్ సిఐ ఎం.రాజేష్, ట్రెజరర్ బి.ఆదినారాయణ, వై.సి.పి నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, బహుమతుల దాత ఈతముక్కల బాలమురళి రెడ్డి, కేతిరెడ్డి జగదీష్ రెడ్డి, యు.మురళి క్రిష్ణ రిటైర్డ్ చైర్మన్ నెల్లూరు బాడ్మింటన్ అసోసియేషన్, ప్రవీణ్ కుమార్ ప్రెసిడెంట్ నెల్లూరు బాల్ బాడ్మింటన్ అసోసియేషన్, పి.మురళి నేషనల్ ప్లేయర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షిద్దాం..

ప్రజాశక్తి-కావలి : సంయుక్తా సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం బాపూజీ నగర్ కమ్యూనిటీ సెంటర్‌లో ఆదివారం సపోటా, మామిడి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ ఉపాధ్యక్షులు బుర్లా.రఘు కుమార్ రెడ్డి, వి ఎన్ రెడ్డి డ్రైవింగ్ స్కూల్ నిర్వహలు వి.ఎన్.రెడ్డి, శ్రీ మేధా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి అశోక్ బాబు, శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సంస్థ ఉపాధ్యక్షుడు బుర్లా. రఘుకుమార్‌రెడ్డి మాట్లాడారు.

పంచాంగం రాసిన ఆత్మకూరు మహిళ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరుకు చెందిన ప్రముఖ అర్చకులు దివంగత జాగర్లపూడి సుధాకర్ శర్మ కుమార్తె జాగర్లపూడి వెంకట నాగ వసు స్రవంతి అనే మహిళ అనంతపురంకు చెందిన శ్రీ శృంగేరి విరూపాక్ష మఠం తరపున తొలిసారిగా శోభకృత్ నామ సంవత్సరం పంచాంగం రచించింది. మహిళలకు ఇలాంటి అరుదైన అవకాశాలు దక్కడం ఇదే తొలిసారి అని స్రవంతి తెలిపింది. జ్యోతిష్య శాస్త్రంలో 2021 సంవత్సరంలో తెలుగు విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డి పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు ఎంఎ ఆస్ట్రాలజీలో ఆమె బంగారు పతకం సాధించింది.

మల్లు స్వరాజ్యంకు ఘన నివాళులు

కావలిలో...

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-అనంతసాగరం : తెలంగాణా సాయుధ పోరాట ఉద్యమ నాయకురాలు మల్లు స్వరాజ్యం ఆశయాల సాధనకు ప్రజలందరూ పనిచేయాలని మండల కార్యదర్శి అన్వర్‌బాషా పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేద ప్రజల కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణా సాయుధ పోరాటాన్ని నడిపిన ధీర వనిత మల్లు స్వరాజ్యం అని తెలియజేశారు. ఆమె పోరాట స్ఫూర్తిని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మండలంలో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో కనీస వసతులు కల్పించాలని గురువారం ఎంపిడిఒ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో స్థలాలు మంజూరైన ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. జెవివి నాయకులు వేము పెంచలయ్య మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం సారా వ్యతిరేక పోరాటం నడిపారని, అలాగే 1978 నుండి 1983 వరకు తుంగతుర్తి ఎంఎల్‌ఎగా పని చేశారన్నారు. ఆమె ఆశయ సాధన కోసం పేదప్రజల సమస్యలపై ప్రజాపోరాటలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు రాటకొండ పెంచల నాయుడు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : అమరజీవి మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం కావలి సిపిఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు ఎస్.వెంకయ్య, వి.మల్లికార్జున రావులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం 13 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కమ్యూనిస్టు ఉద్యమాలు, పోరాటాల వైపు ఆకర్షితులయ్యారన్నారు. 1945 -46 సంవత్సరంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ విప్లవ పోరాటంలో అప్పటి నైజాం నవాబు అహంకారంపై పోరాటాన్ని నడిపిన ధీర వనిత తిరుగులేని బావుటా ఎగురవేశారన్నారు. విప్లవజ్వాలల్ని విరజిమ్మిన విప్లవ నారి అని కొనియాడారు. మహిళలను చైతన్య పరిచి పోరాటాల్లోకి తీసుకు వచ్చి నిజాం సర్కారును గడగడలాడించిన స్వరాజ్యం తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని, చెట్లల్లో, గుట్టల్లో కష్టాలు పడి, పోరాటంలో పాల్గొన్నారన్నారు. అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తుంగతుర్తి నియోజకవర్గంలో రెండు సార్లు శాసనసభకు ఎన్నికై బలహీన వర్గాలకు పేదలకు అండగా నిలిచారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా మార్క్సిస్ట్ పార్టీ బలోపేతానికి పోరాటాలకు ఆమె ఎంతో కృషిచేసి చివరి వరకు ఎర్రజెండాను వదలని విప్లవ నాయకురాలుగా ఉన్నారన్నారు. అనంతరం ఎస్.వెంకయ్య, వి.మల్లికార్జున రావు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి కిష్టయ్య, కే చెన్నయ్య, సిఐటియు నాయకులు రమేష్, ఎస్‌కె.మస్తాన్, డివైఎఫ్‌ఐ నాయకులు పెంచల నరసింహం, పి.కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలంగాణలో సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం క్రియాశీలక పాత్ర పోషించిందని సిపిఎం పట్టణ కార్యదర్శి దేవదీనం అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని ఏకలవ్య నగర్‌లో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద శీను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా జెవివి నాయకులు హరికృష్ణ మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేద ప్రజల కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపించిన ధీర వనిత మల్లు స్వరాజ్యం ఆమె పోరాట స్ఫూర్తిని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సారా వ్యతిరేక పోరాటంలో 1978 నుండి 1983 వరకు తుంగతుర్తి ఎంఎల్‌ఏగా పనిచేసినట్టు తెలిపారు. ఆమె ఆశయ సాధన కోసం పేద ప్రజల సమస్యలపై ప్రజా పోరాటాలకు ముందుకెళ్లాలి వారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మద్యపాన వ్యతిరేక పోరాటంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. ఐద్వా రాష్ట్ర జాతీయ స్థాయి నాయకురాలిగా కూడా పనిచేశారన్నారు. వామపక్ష భావాలతో స్త్రీ ఇలా ఆధ్వర్యంలో మొదలైన పత్రిక చైతన్య మానవి సంపాదకవర్గంలో మల్లు స్వరాజ్యం కూడా ఒకరని తెలిపారు. 1945-46లో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం సర్కారుకు ముచ్చెమటలు పట్టించిన వీరవనిత అనికొనియాడారు. కార్యక్రమంలో పోలా రమణయ్య, గండళ్ల పోలయ్య, కాలేషా, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

సిపిఎం నాయకులకు నోటీసులు

ప్రజాశక్తి-కావలి

వామపక్ష పార్టీలు జిఒ నెంబర్ 1 కి వ్యతిరేకంగా 20వ తేదీన చేపట్టిన చలో విజయవాడ పిలుపుతో భాగంగా ఆ కార్యక్రమానికి, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సమస్యలపై అదేరోజు చలో విజయవాడ పిలుపునిచ్చారు. ఈ రెండు కార్యక్రమలకి వెళ్లడానికి వీల్లేదంటూ ఆదివారం కావలి 2వ పట్టణ పోలీసులు సిపిఎం ఆఫీస్‌కు వచ్చి పసుపులేటి పెంచలయ్యకు ముందస్తు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపడం కోసం ఇలా పోలీసుల చేత నోటీసులు ఇవ్వడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అణిచి వేసే చర్యలను మానుకోవాలని, ఇలాంటి అక్రమ నోటీసులతో ప్రజా, కార్మిక, ఉద్యమాలను ఆపలేరని అన్నారు.

కొడవలూరులో...

అక్రమ అరెస్టులు తగవు

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి ఇచ్చిన పిలుపునకు తమకు నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఎస్‌ఎఫ్‌ఐ, రైతు సంఘం నాయకులు మండిపడ్డారు. ఆదివారం రైతు నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ పోలీసులు తమను అరెస్ట్ చేస్తామని నోటీసులు ఇవ్వడం విరుద్ధంగా ఉందన్నారు. అమరావతి జిఒ నెంబర్ 1ని రద్దుకు అమరావతి వెళుతున్న టిడిపి అనుబంధ సంస్థలు పిలుపునిస్తే తమకు నోటీసులు ఇవ్వడం ఏమిటని విమర్శించారు. పోలీసుల ద్వారా ప్రభుత్వం భయ భ్రాంతులకు గురి చేస్తుందని ఇలాంటి చర్యలతో ఉద్యమాల ను ఆపబోరని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయ కులు కృష్ణ, మధు, తదితరులున్నారు.

రైతులకు అండగా ఉంటా..

- కావలి ఎంఎల్ఎ వెల్లడి

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-అల్లూరు : రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటానని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం మండలంలోని సింగపేట గ్రామంలో పంట పొలాలను పరిశీలించి విచారణ వ్యక్తం చేశారు. శనివారం అకాల వర్షంతో నిండా ముంచిన వర్షం అలాగే దళారులు, డీలర్లు రైతులను మోసం చేస్తున్న అని కథనాన్ని ప్రచురించగా వెంటనే స్పందించి అన్నదాతలకు కావలి ఎంఎల్ఎ తానున్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆనందంగా పంటలు వేసుకొని కోతల కోసుకునే సమయంలో అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. సంబంధిత విషయాన్ని మంత్రులైన కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కాకుమూరు నాగేశ్వరావు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లామని తెలియజేశారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని తడిచినా అలాగే రంగు మారిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తామని రైతులకు హామీనిచ్చారు. వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

పసుపు పంటను ప్రభుత్వమే కొనాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్టప్రాంత రైతులు వేసిన పసుపు పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎపి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని బిజ్జంపల్లి గ్రామంలో రైతు వేసిన పసుపు పంటను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసాల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేయాలని గ్రామ రైతులతో ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో కొండ కింద రైతులకు జీవనాధారమైన పసుపు పంటను దళారుల చేతుల్లో మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత పసుపు రైతులను ఆదుకొని వారి కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. ఇప్పటికే అధిక వడ్డీలతో పండించిన పంట చేతికి వచ్చిందని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న పంటకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరతో మండల అధికారులు వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి దళారుల చేతుల్లో పసుపు రైతులు మోసపోకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. దుగ్గిరాల ఇతర ప్రాంతాలలో రూ.3500 నుండి రూ.4500 ధర ఉండగా అధిక వడ్డీలతో ఆత్మహత్యలే శరణ్యమని పొంచి ఉన్న దళారుల బెడద నుండి గంపెడు ఆశతో వేసుకున్న పసుపు రైతులను ఆదుకునేందుకు జిల్లా ఉన్నతాధికారులు స్థానిక ఎంఎల్ఎ చర్యలు చేపట్టి గతేడాదిలాగే ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖలో భారీ బకాయిలు

- అధికార పార్టీ నేతపై చర్యలు కరువు

- చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాట్లాడుతున్న మైపాటి కోటేశ్వరరావు

విద్యుత్‌శాఖ కార్యాలయం

ఇందుకూరుపేట విద్యుత్ శాఖలో భారీగా బకాయిలు ఉన్నాయని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఇది ఒక అధికార పార్టీకి చెందిన నాయకుడి బకాయిలు అని, కానీ ఆయనపై అధికారుల చర్యలు కరువయ్యా యని విమర్శించారు. ఒక నెల కరెంటు బిల్లు ఇంటి నిమిత్తం పేదవాడు కట్టలేని పరిస్థితులలో విద్యుత్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని మరీ పేదవాడి ఇంట్లో దీపం ఆర్పివేస్తారు. కానీ, అధికార పార్టీ నేతలకు మాత్రం ఇవి ఏమీ వర్తించవా అని సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆదివారం కొత్తూరులోని సబ్‌స్టేషన్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ అధికారి పార్టీ నాయకులకు లక్షల బిల్లు ఉన్నా సరే, వారిని ఏ అధికారి చర్యలు తీసుకోరా.. అని ప్రశ్నించరా.. అని, కొత్తూరు సబ్‌స్టేషన్ పరిధిలోని ఓ అధికార పార్టీ నాయకుడు సర్వీస్ నెంబర్ 3531222002537 సుమారు ఒక లక్ష 30 వేలు రూపాయలకు పైచిలుకు విద్యుత్ బాకీ ఉన్నాడని తెలిపారు. ఆ నాయకుని అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని సిపిఎం నేత కోటేశ్వరరావు ప్రశ్నించారు. సామాన్య ప్రజలకు ఒక బడాబాబులకు ఒక న్యాయమనీ వెంటనే అధికారులు స్పందించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇందుకూరుపేట ఏడీ సునీల్ వివరణ : టెక్నికల్ సమస్య వల్ల అధిక బిల్లు వచ్చింది. ఉన్నత అధికారులకు రిపోర్టు అందించాం. రెండు రోజుల్లో సదరు బిల్లుపై క్లియరెన్స్ వస్తే బిల్లు కట్టించే ప్రయత్నం చేస్తాం.

525 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కావలి

గుండెమడుగుల దేవదానం మెమోరీయెల్ హాస్పిటల్‌లో ప్రజావైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఎనెల్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం, నిర్వహించారు. ఈ శిబిరంలో 525మంది రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు ఉచితంగా చేసి, మందులు కూడా ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ, తమ హాస్పిటల్‌లో నెల్లూరు ఎనెల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని వివిధ విభాగాలకు చెందినడా కె.నాగేంద్రప్రసాద్, గుండె వ్యాధి నిపుణులు, డాక్టర్ పి.నితీష్ గాస్ట్రో ఎంట్రలాజి, డాక్టర్ పి.హరికృష్ణ, జనరల్ మెడిసిన్, డాక్టర్ "మహేంద్ర నాథ్ రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ పి.హరిత కుమారి న్యూరాలజిస్ట్, డాక్టర్ దావుద్ షావలి, జనరల్, డాక్టర్ సుధీర్ కుమార్, గుండె వైద్యనిపుణులు, డాక్టర్ జి.మాలినిదేవి, గర్భకోసవ్యాధి నిపుణులు, సిహెచ్.వినయ్ వినోద్ బాబు, దంత వ్యాధి నిపుణులు, మొత్తం 9మంది వైద్యులు, ఎనెల్ స్పెషాలిటీ, చైర్మన్ కె.దశరధ నాగేంద్ర ప్రసాద్, హాస్పిటల్ సెంటర్ హెడ్ ఆర్.వి.ఎస్.ఎస్. రవికుమార్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

డి.ఆర్. విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో ఆదివారం 60 మంది నిరుపేద వృద్ధులకు రూ.60 వేలు విలువచేసే బియ్యం, వంటింటి సరుకులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖవైద్యులు రామస్వామి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎం.రామ స్వామి మాట్లాడుతూ నిరుపేదలైన ఈ సేవాసమితి వృద్ధులకు తన హాస్పిటల్‌లో ఉచితంగా సేవలు అందిస్తానన్నారు. డిఆర్ పేరుపై పేద వృద్ధులను ఆదుకుంటున్న, వారి కుమారులు వినయ్‌కుమార్ రెడ్డి, విద్యాధర్‌కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. వృద్ధులను ప్రతిఒక్కరూ గౌరావంగా ప్రేమగా చూడాలన్నారు. వెంగళరావు అర్బన్ ప్రాథ మిక ఆరోగ్య వైద్యశాల డాక్టర్ రమ్య మాట్లాడుతూ డి.ఆర్. ఎంతో ముందుచూపుతో కళాశాలలు స్థాపించిన గొప్ప వ్యక్తి అని, డిఆర్ విశ్వోదయ సేవాసమితి సమాజానికి గొప్పసేవ చేస్తుందన్నారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సేవాసమితి చైర్‌పర్సన్ దొడ్ల ఆదిలక్ష్మీ, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, సభ్యులు నల్లూరి రామకృష్ణ, అమరావతి, విశ్వోదయ టీచర్ సుమలత, సతీష్‌సింగ్, రంగ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన బొమ్మిరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి కలిసి ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మార్చి 13వ తేదీ జరిగిన మూడు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గ రాజకీయాలపై చర్చించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రూరల్ మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

టిడిపి నాయకులపై కేసు అన్యాయం

ప్రజాశక్తి-కొడవలూరు : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఐపిసి సెక్షన్లు అమలవుతుంటే, కొడవలూరు మండలంలో మాత్రం పోలీసులు వైసిపి సెక్షన్లు అమలు చేస్తున్నారని, ఎన్నికల కేంద్రం వద్ద నడిరోడ్డుపై ఎంఎల్ఎ కారు ఆపుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే, కేసులు ఉండవని టిడిపి విజయోత్సవ ర్యాలీ జరుపుకుంటే తమపై కేసులు పెట్టడం ఏమిటని మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి ప్రశ్నించారు. ఆదివారం నార్త్ రాజుపాలెంలో టిడిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కరకటి మల్లికార్జున, చెక్క మదన్, చెముకుల వెంకయ్య, పాటూరు రమేష్, కేతు వెంకటరమణ రెడ్డి, కరుటూరి మురళి, మందిపటి రమణరెడ్డి, పంది శ్రీనివాసులు, నక్కా రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చాలని సిపిఎం నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

నెల్లూరు రూరల్ మండలం ములుమూడి కలుజు మధ్యలో పడిన గుంటను వెంటనే పూడ్చాలని కోరుతూ ఆదివారం సిపిఎం రూరల్ మండల కమిటీ నాయకులు కలుజు వద్ద నిరసన ధర్నా చేశారు. ధర్నాలో పాల్గొన్న సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ గత 6నెలల నుంచి ములుమూడి కలుజు మధ్యలో పడిన గుంత వల్ల నెల్లూరు - తాటిపర్తి రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అయితే నెల్లూరు రూరల్, సంగం మండలంలోని అనేకమంది ప్రజాప్రతినిధులు ఈ మార్గంగుండా వెళుతుంటారని అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని దానితో సిపిఎం నెల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా రబ్బిష్ వేసి గుంతను పూడ్చామన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన గుంతను పూడ్చి ప్రమాదాల నివారించాలని తెలిపారు. అలాగే ములుమూడి కలుజుపై హైలెవెల్ వంతెన నిర్మించి ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పూడిపర్తి జనార్ధన్, అట్ల అనిల్, గుంటి నాగరాజు, ఎస్.కె అమీర్ భాషా, ముత్యాల ఆదయ్య, మానికల చెంచురామయ్య, కే సుబ్రహ్మణ్యం, ఎస్.కె చాన్‌బాషా, ఏ.అంజయ్య రాపూరు.రమేష్, పి.నరసయ్య తదితరులున్నారు.

ముందస్తు 'ఆసరా' సంబరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరంలో వైఎస్‌ఆర్ ఆసరా మూడో విడత ముందస్తు సంబరాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆసరా రుణమాఫీకు అర్హత కలిగిన 32 గ్రూపుల సభ్యులతో విఒఎ రహమత్ బాషా సమావేశం నిర్వహించారు. వైఎస్‌ఆర్ ఆసరా మూడో విడతకు సంబంధించిన వారి వివరాలను గ్రూప్ సభ్యులకు తెలియజేశారు. విఒఎ గడపగడపకు వెళ్లి వైఎస్‌ఆర్ ఆసరా రుణమాఫీ మూడో విడత ఎంత పడుతుంది. ఎప్పుడు పడుతుందో సభ్యులకు వివరించారు.

దెబ్బతిన్న పంటలు పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట : రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని బోగోలు టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వర్షాలకు మంగమూరు కోరుపల్లి గ్రామాలలో దెబ్బతిన్న కోతకు వచ్చిన వరి నార్లను, కళ్లల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు. మండలంలోని రైతులను వెంటనే ఆదుకోవాలని, లేని పక్షాన రైతుల కోసం టిడిపి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు ఎన్నబత్తిన వెంకటేశ్వర్లు, లేళ్లపల్లి సుధీర్ బాబు, నాటకరాణి సీనయ్య, సన్యాసి శ్రీధర్, ఇందుపూరు తిరపతి రెడ్డి, నిరంజన్ రెడ్డి, నాటక రాణి రంగయ్య, పుట్ట సుబ్బారావు, బాసరోలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్ రాజు పరిశీలన చేశారు. మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరిపంట పొలాలను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలములో ఎక్కువగా నిలిచి ఉన్న నీటిని తీసివేయలని సూచించారు. 2 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని రైతులకు సూచించినారు. 33 శాతం మించి నష్టం వాటిల్లిన వరి పంట వివరాలను సేకరించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.చెన్నారెడ్డి, ఎఇఒ సుధీర్, విఎఎ స్రవంతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రెండు రోజులకు కురిసిన వర్షాలకు బోగోలు మండలం కడనూతల గ్రామాల్లో నేలకొరిగిన వైరుపారులను ఆదివారం కావలి ఆర్‌డిఒ శీనానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండలంలో దెబ్బతిన్న వరినాట్లను తడిసిన ధాన్యాన్ని పరిశీలించామని ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని తెలిపారు. ఆయనతోపాటు తహశీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ అధికారి, మండలంలోని అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం గంగమ్మ గుడి వద్ద తడిసిన ధాన్యాన్ని ఆదివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని రైతులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అకాల వర్షాలకు మండలంలో దెబ్బతిన్న వరి ధాన్యానికి ప్రభుత్వం నుండి మద్దతు ధర అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు మండలంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయనతో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, మండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మ, ఇన్‌ఛార్జి ఎస్ఐ ఆదిలక్ష్మి, మండల యువత నాయకులు మేకల శ్రీనివాసులు, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, నాయబ్ రసూల్, గండూరి శ్రీనివాసులు, బొంత సుధీర్, షమీవుల్లా, తదితరులున్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజులుగా మండలంలో వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పంట కోతకు వచ్చే సమయంలో వర్షాలు పడడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళనలో పడ్డారు. అసలే వడ్లు రేట్లు రోజుకో రేటు డాలర్లు కొనుగోలు చేస్తుంటే తీరా పంట చేతికి వచ్చాక వర్షాలు రావడంతో రైతుల గుండెల్లో ఆవేదన మిగిలింది. ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో రైతులు ఉన్నారు.

యువకుడిపై హత్యాయత్నం

ప్రజాశక్తి-కోవూరు

అర్ధరాత్రి యువకుడిపై బీరు బాటిల్‌తో దాడి చేసి పొడిచి హత్యాయత్నం చేయబోయిన ఘటన కోవూరు పట్టణ పరిధిలోని ఇనుమడుగు సెంటర్ వద్ద చోటుచేసుకుంది. బాధితులు వివరాల మేరకు.. కోవూరు పట్టణంలోని చెరువు కట్ట ప్రాంతానికి చెందిన రాజేష్ అనే వ్యక్తి తన స్నేహితులతో ఇనమడుగు సెంటర్ వద్ద ఉండగా అక్కడ కొంతమంది యువకులు మద్యం సేవించి తమ వైపు చూశారని నేపంతో రాజేష్ స్నేహితులపై దాడి చేయబోవుగా రాజేష్ దానిని ప్రతిఘటించారు. దీంతో ఆగ్రహం చెందిన యువకులు బీరు బాటిల్‌ను పగలగొట్టి దాడి చేశారు. బీరు బాటిల్ తో రాజేష్‌ను ఛాతిపై వీపుపై పొడిచి చంపబోయారు. తీవ్రంగా గాయపడిన రాజేష్ వారి నుంచి తప్పించుకు న్నాడు. రక్తపు గాయాలతో ఉన్న రాజేష్‌ను స్నేహితులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ దాడిలో ఐదుగురు సభ్యులు ఉన్నట్లు బాధితులు తెలిపారు.

అనాథ మహిళకు ఆదరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : ఒంగోలు పట్టణంలో నిరాదరణకు గురైన 35 సంవత్సరాల అనాథ మహిళ రాజ్యలక్ష్మిని మాజీ మహిళా కమిషన్ మెంబరు రమాదేవి హక్కున చేర్చుకొని బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో చేర్పించారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రిరావు, తదితరులున్నారు.

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు లో
ఓ.యస్.నెం.72/2022

గునుకుల సత్యవతి ... వాది

ఎదిరి

అడిగోపుల రత్నాకర్ ... ప్రతివాది

టు,
అడిగోపుల రత్నాకర్, S/o. రాములు,
వయస్సు 42 సం.లు, కార్ డ్రైవర్,
సాకిన్: మేఘన అపార్ట్ మెంట్ వెనుక, 2వ లైను,
నార్త్ జనతా పేట, డోర్ నెం.218,
మేదరమెట్ల వారి నివాసము, కావలి పట్టణము,
నెల్లూరు జిల్లా.

పై నెంబరు గల దావా లో మీరు ప్రతి వాది అయి వున్నారు. వాది మీ నుండి ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేయగా, సదరు దావాలో వాది మీకు పై కోర్టు ద్వారా ఎన్ని సార్లు నోటీసులు పంపిననూ మీరు గ్రామములో వుండి కూడా నోటీసులు తీసికొనకుండా కాలయాపన చేయుచున్నందున మీపై శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్ ద్వారా / పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియ జేయమని ది.31.03.2023కి వాయిదా వేసినారు. ఆ రోజు ఉ.10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని చో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ. 31.03.2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

పొన్నూరు
తేదీ:19.03.2023

ఇట్లు
నత్తల వర్ధన్,
న్యాయవాది, పొన్నూరు,
Cell నెం.9866943918